న్యూట్రిషన్ ఫుడ్ అందించాలి

ఇల్లంతకుంట, ఏప్రిల్ 20: రక్తహీనతతో బాధపడేవారిని గుర్తించి వెంటనే న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని వైద్యాధికారి రమేశ్ సూచించారు. శనివారం గాలిపెల్లి పల్లె దవాఖాన పరిధిలోని ఐదు గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, కోఆర్డినేటర్లతో ఆయన సమావేశమై, మాట్లాడారు. చిన్నారుల్లో రక్తహీనతను గుర్తించి, సరైన వైద్యం అందేలా వారికి న్యూట్రిషన్ ఫుడ్ అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలకు న్యూట్రిషన్ ఫుడ్ ఇవ్వాలన్నారు. ఇక్కడ ఏఎన్ఎం సులోచన, కవిత, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ అల్లూరి మనోహర్ రెడ్డి, S/o గంగారెడ్డి, R/o. రుద్రంగి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన H.No. 15-100 కు చెందిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం 167.11 చ.గజాలు, రుద్రంగి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 20-04-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బోడ అభిలాష, W/o రాజరెడ్డి @ రాజ్‌రెడ్డి, R/o. దేఘువాత్ తాండ, మనల గ్రామం, రుద్రంగి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC బిల్డింగ్ H.No. 7-35 మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం 286.86 చ.గజాలు, దేఘువాత్ తాండ, మనల గ్రామం, రుద్రంగి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 20-04-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

HOUSE FOR SALE

★కరీంనగర్ రేకుర్తి హైవే అతి సమీపంలో గల ఇండిపెండెంట్ హౌజ్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి సెల్ నెంబరు: 9440322254.
NTK-00000

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వినోద్‌కుమార్‌ను గెలిపించుకుందాం

గంభీరావుపేట: బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్‌కుమార్‌తో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, నాయకులు

- ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపుదాం
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ నామినేషన్‌కు తరలిన నేతలు

గంభీరావుపేట/ముస్తాబాద్/ సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 20: కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని, ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపుదామని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లో వినోద్‌కుమార్ నామినేషన్ దాఖలు చేయగా, పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. అంతకు ముందు కరీంనగర్‌లో వినోద్‌కుమార్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కొండూరి మాట్లాడుతూ, బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలుపునకు ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలని కోరారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిపొందిన ఓటర్లకు వివరించాలన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేసేలా అభ్యర్థించాలని సూచించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, సీనియర్ నాయకులు కమలాకర్‌రెడ్డి, కమ్మరి రాజారాం, గంధ్యాడపు రాజు, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, పెద్దవేని వెంకటి, కముటం రాజేందర్ ఉన్నారు.

- ముస్తాబాద్ మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు వినోద్‌కుమార్ నామినేషన్‌కు తరలివెళ్లారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, ఆర్‌బీఎస్ మాజీ కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు, వైస్ చైర్మన్ రాజేశంగౌడ్, నాయకులు గాడిచెర్ల దేవయ్య, నల్ల నర్సయ్య, చీటి వెంకట నర్సింగరావు, నల్ల నర్సయ్య, సడిమెల ఎల్లం, భరత్, నర్సింహారెడ్డి, నాయకులు కట్ట బాపురావు, గన్నె నర్సింహులు, బాలమల్లు, తదితరులు ఉన్నారు.

- సిరిసిల్ల మున్సిపల్‌తోపాటు తంగళ్లపల్లి మండల నాయకులు కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ నామినేషన్ కోసం శనివారం ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, నేతలు జీల కిషన్‌యాదవ్, సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పూసపల్లి సరస్వతి, పడిగెల రాజు, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, బియ్యాల కొండల్‌రావు, సంధ్యారాణి, రోజా, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, నేరెళ్ల అనిల్‌గౌడ్, కందుకూరి రామాగౌడ్, మాట్ల మధు, వేణుగోపాల్‌రావు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్/ముస్తాబాద్: బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌తో తంగళ్లపల్లి, ముస్తాబాద్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు

'గురుకులం'కు ఎంపిక

చందుర్తి, ఏప్రిల్ 20: మల్యాలలో సాధన ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థినులు రోండి వేరోనిక, లింగాల అశ్రుత గురుకులం పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జి చెన్నమనేని రాజేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగం కుమార్ విద్యార్థినులకు పూలబొకే అందజేసి సన్మానించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ అబ్రహం, నాయకులు ఈసరి శ్రీనివాస్, చంటి ప్రసాద్, పులి నారాయణ ఉపాధ్యాయులు మమత, తిరుపతి, సోనీ, శోభారాణి, నిత్య మానస ఉన్నారు.

వైభవంగా స్వామివారి శోభాయాత్ర

కోనరావుపేట, ఏప్రిల్ 20: మామిడిపల్లి గ్రామంలో శ్రీరామంజనేయ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి శోభాయాత్రను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అత్యంత సుందరంగా అలంకరించిన వాహనంలో స్వామివారి చిత్రపటంతో పురవీధుల గుండా శ్రీరామంజనేయ దీక్షాపరులు శ్రీరామనామస్మరణతో భజనలు చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, అర్చకులు లక్ష్మణ్, తక్కళ్ల బాపు రెడ్డి వారికి తీర్థప్రసాదాలను అందజేస్తూ ఆశీర్వదించారు.

సహకార సంఘాల బలోపేతానికి చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

- అదనపు కలెక్టర్ భీమ్యానాయక్
- సహకార సంఘాల అభివృద్ధి కమిటీతో సమావేశం

కలెక్టరేట్, ఏప్రిల్ 20: జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్యా నాయక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం దేశంలో ఉన్న 34 రాష్ట్ర సహకార సంఘాల ద్వారా దాదాపు ₹5లక్షల కోట్ల రుణాల పంపిణీ జరుగుతుందని, సహకార సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. సహకార సంఘాల బలోపేతానికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా సహకార అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అధికారి కన్వీనర్‌గా 11మంది సభ్యులతో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 24 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, 106మత్స్యకార సహకార సంఘాలు, 31 డెయిరీ సంఘాలు, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 10రిటైల్ పెట్రోల్ పంపులు ఉన్నాయని చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కిసాన్ సమృద్ధి కేంద్రాలు, కామన్ సర్వీస్ కేంద్రాలను మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం నిల్వల కేంద్రం నిర్మాణ ప్రణాళిక దిశగా గంభీరావుపేట్‌లో రైస్‌మిల్లు కంగోడౌన్ నిర్మించామని, జాతీయ స్థాయిలో ఉన్న సీడ్స్ సొసైటీలో సహకార సంఘంలో ఉన్న రైతులు రిజిస్టర్ చేయించుకున్నారని చెప్పారు. జిల్లాలో ఉన్న 106 మత్స్య సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించి జిల్లా ఫెడరేషన్ ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా డెయిరీ సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి నివేదికలు అందించాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థలకు జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకులకు అవసరమైన లింకేజీ ఏర్పాటు చేయాలన్నారు. సహకార సంఘాల్లో వసతులు కల్పించాలని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి బుద్ధనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ , జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డా కొమురయ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీడీఎం. నాబార్డ్ జయ ప్రకాశ్ పాల్గొన్నారు.

బస్సు ఎప్పుడస్తదో..?

- టైమ్‌కి రాని ఆర్టీసీ బస్సులు
- గంటలపాటు ఎండలోనే విద్యార్థుల నిరీక్షణ

కోనరావుపేట మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు కోసం వేచిచూస్తున్న విద్యార్థులు

ఒంటిపూట బడులు కావడంతో విద్యార్థులంతా ఉదయం పూటే పాఠశాలలకు వెళ్తున్నారు. ఆయా గ్రామాల ఉదయం వేళలోనే మండల కేంద్రంలో మోడల్ స్కూల్‌కు వెళ్తుండగా, తిరుగుపయనంలో బస్సుల కోసం గంటల తరబడి ఎండలోనే వేచి చూస్తున్నారు. చేసేదేమీ లేక రోడ్డు వెంబడి వెళ్లే ద్విచక్ర వాహనదారులను లిఫ్ట్ అడుగుతూ ఇంటికి చేరుకుంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు చొరవ చూపి ఇబ్బందుల్లేకుండా పాఠశాలల సమయానికి బస్సులు నడిపించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

- కోనరావుపేట, ఏప్రిల్ 20

నియామకం

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 20: నేషనల్ హ్యూమన్ రైట్స్, జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షురాలిగా తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎండీ సాహేదాబేగం నియామకయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు ఎండీ అర్షద్‌ఖాన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు అర్షద్‌ఖాన్, ఛీఫ్ సెక్రటరీ షబ్బీర్‌అలీకి సాహేదాబేగం కృతజ్ఞతలు తెలిపారు.

బిల్లులు ఇప్పించాలని నిరసన

ఇల్లంతకుంట, ఏప్రిల్ 20: పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే ఇప్పించాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట మాజీ సర్పంచులు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల ఫోరం మాజీ అధ్యక్షుడు చల్ల నారాయణ మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాక మాజీ సర్పంచులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లారెడ్డి, పరశురాం, మల్లయ్య, కట్ట వెంకట్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, అనసూయ, మదనవ్వ ఉన్నారు.

మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచులు

ఆగయ్య పరామర్శ

వీర్నపల్లి, ఏప్రిల్20: మండలంలోని ఎర్రగడ్డతండా గ్రామానికి చెందిన మాలోత్ తేజ్యా (48) శనివారం మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు. తేజ్యా భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు ఆయన భరోసానిచ్చారు.

పుస్తెమట్టెల వితరణ

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 20: బొప్పాపూర్‌కు చెందిన అల్లె యాదవ్వ కూతురు వర్ష వివాహం ఆదివారం జరుగనుండగా, మాజీ సర్పంచ్ కొండాపురం బాల్‌రెడ్డి శనివారం పుస్తె మట్టెలు వితరణ చేశారు. ఇక్కడ బొమ్మనవేని కృష్ణ, అల్లె రాజు, బొమ్మనవేని అశోక్, అల్లె శ్రీనివాస్, బొండ్ల శ్రీకాంత్, అల్లె రాజు, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్, ఏప్రిల్ 20: గూడూరులో కమ్మరపెల్లి పూజ వివాహం ఆదివారం జరుగనుండగా, ఎంపీపీ జనగామ శరత్‌రావు దంపతులు వితరణ చేసిన పుస్తెమట్టెలను శనివారం స్థానిక నాయకులు అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు తాటాకర్ల ప్రభాకర్, నాయకులు ఎదునూరి శ్రీనివాస్, పుల్లూరి సంతోష్, వంగూరి దిలీప్, పుల్లూరి శ్రీనివాస్, బుర్ర సంతోష్, శ్రీనివాస్, చెక్కపెల్లి వెంకటేశ్, మెరుగు వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

అందుబాటులోకి పెట్రోల్ బంక్

ముస్తాబాద్ ఏప్రిల్ 20: పోతుగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో ముస్తాబాద్-బంధనకల్ గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంకును సేల్స్ మేనేజర్ చరణ్‌జిత్ శనివారం ప్రారంభించారు. వినియోగదారులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కల్యాణం.. కమనీయం

వేములవాడ రూరల్, ఏప్రిల్ 20: వేములవాడ రూరల్ నూకలమర్రి గ్రామంలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఇక్కడ ప్రజా ప్రతినిధులు, హనుమాన్ భక్తులు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పక్కన పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు

వందరోజుల పాలనలో

వస్త్ర పరిశ్రమ సంక్షోభం

- నేతన్నలకు ఉపాధి చూపించాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 20: వంద రోజుల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ విమర్శించారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఏనాడూ నేతన్నలు ధర్నాలు, ఆందోళనకు దిగిన పరిస్థితులు లేవన్నారు. బతుకమ్మ చీరలకు సంబంధించిన కేవలం ₹50 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేసి తమ గొప్పగా కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ₹3,312 కోట్ల ప్రభుత్వ ఆర్డర్లు సిరిసిల్లకు అందించామన్నారు. నేత కార్మికుల మెరుగైన జీవన విధానం కల్పించడంలో భాగంగా కేసీఆర్ ప్రభుత్వం బతకుమ్మ చీరల తయారీ ఆర్డర్లను ఇచ్చిందని గుర్తు చేశారు. తద్వారా నేతన్న నెలకు ₹15 వేల కనీస వేతనం పొంది సంతోషకరమైన జీవనం సాగించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు నుంచి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల కోసం జేఏసీ ఏర్పాటు చేసుకుని పోరాడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. నేతన్నల బిల్లుల కోసం గత నెల 15న మహాధర్నా చేపడుతామని కేటీఆర్ చెప్పారని, అదేవిధంగా సిరిసిల్లకు వచ్చిన సందర్భంలో కేసీఆర్ నేతన్నల బిల్లుల కోసం పోరాటానికి సిద్ధమని ప్రకటించారని, తద్వారానే ప్రభుత్వం దిగి వచ్చి ₹50 కోట్ల బిల్లులు విడుదల చేసిందన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడీ ₹18 కోట్లు పెండింగ్‌లో ఉందన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ ఏడాది పాటు పని కల్పిస్తామని ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ నాలుగు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి ఉపాధి కల్పించకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ₹200 కోట్లు బతుకమ్మ చీరల బిల్లులు మంజూరు చేసిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ₹150కోట్లు విడుదల చేయాల్సి ఉండగా కాంగ్రెస్ సర్కారు కేవలం ₹50 కోట్లు విడుదల చేసిందని, వెంటనే మొత్తం బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దార్ల సందీప్, వెంగళ శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, గెంట్యాల శ్రీనివాస్, సత్తార్, లింగంపల్లి సత్యనారాయణ, వీరబత్తిని కమలాకర్, అడ్డగట్ల మురళి, సామల శ్రీనివాస్, పోరండ్ల రమేశ్ పాల్గొన్నారు.

తెలంగాణ చౌక్: ఉపాధ్యాయులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

- ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

తెలంగాణ చౌక్/ సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 20: విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పడమే కాకుండా వారి జీవితాలను ప్రభావితం చేసే ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు మల్లారం పురుషోత్తం, జూపల్లి ప్రకాశ్‌రావు, ఇట్టిరెడ్డి వీరారెడ్డి శనివారం జిల్లా కేంద్రంలో ఉద్యోగ విరమణ పొందగా, వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, వృత్తిరీత్యా ఉద్యోగ విరమణ చెందినప్పటికీ భవిష్యత్‌లో సామాజిక సేవలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఇక్కడ డీఈవో రమేశ్‌కుమార్, ఎంఈవో రఘుపతి, హెచ్ఎంలు శారద, భూక్యా రాజు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గన్నమనేని శ్రీనివాసరావు, ఎడ్ల కిషన్, ఇంద్రసేనారెడ్డి, గడ్డం శంకర్, బొంగు లింగ య్య, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు నీలి శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, దుబ్బాక ప్రభాకర్, పొన్నాల బాల్‌రెడ్డి, కిరణ్‌కుమార్, హనుమాండ్లు, శంకర్, పద్మలత, మీనాక్షి, పద్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, భూపాల్‌రెడ్డి, శంకర్‌గౌడ్ ఉన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

- ఎస్పీ అఖిల్‌మహాజన్
- ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో రికార్డుల తనిఖీ

ఇల్లంతకుంట: పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఇల్లంతకుంట, ఏప్రిల్ 20: అవాంఛనీయ ఘటనలు లేకుండా పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, మాట్లాడారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను న్యాయపరంగా పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహన సిబ్బంది 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తూ పెట్రోలింగ్ చేయాలన్నారు. ప్రతి పోలీస్ బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్లు, గత ఎన్నికల్లో అల్లర్లు చేసిన వారిని, అనుమానితులపై దృష్టి సారించాలన్నారు. ఇక్కడ సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ రాజుగౌడ్‌ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ చౌక్, ఏప్రిల్ 20: సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దని ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారం రోజుల్లో జిల్లాలో జరిగిన సైబర్ నేరాల వివరాలను శనివారం ఆయన వెల్లడించి అవగాహన కల్పించారు. లోన్ యాప్, లాటరీ, పార్ట్ టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేరుతో మెసేజ్‌లు రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మనం ఫోన్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ప్రమేయం లేకుండా ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పవద్దన్నారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే పోగొట్టుకున్న నగదు తిరిగిపొందే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల, ఏప్రిల్ 20: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు కోచ్‌ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహిక కోచ్‌లు పూర్తి వివరాలతో ఈనెల 27న సాయంత్రం 4 గంటల్లోగా జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. వివరాలకు రమేశ్‌కుమార్ సెల్‌నంబర్ (97040 61725లో సంప్రదించాలన్నారు.

ని